విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 25, జనవరి 2025 | 8 పేజీలు

ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లకు కఠిన కారాగార శిక్ష

విశాలాంధ్ర-రాయచోటి: ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ముగ్గురు నిందితులకు కఠిన కారాగార శిక్ష విధిస్తూ తిరుపతి ఆర్ఎస్ఎస్ ఎడిజె కోర్టు తీర్పు చెప్పారు. ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలలు జైలు శిక్ష చెప్పారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పర్యవేక్షణలో జిల్లా పోలీసులు ఎర్రచందనం అక్రమ రవాణా ముద్దాయిలకు గట్టి చర్యలు చేపట్టారు ఏవి పల్లె మండలం సంగటివారి పల్లెకు చిన్నయ్య సహదేవ వీరభద్రలకు జిల్లా అడిషనల్ న్యాయమూర్తి ఏ.నరసింహమూర్తి తీర్పు ఎలువరించా రు. ముద్దాయిలకు శిక్ష పడడంలో కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రెడ్డి, రెడ్ శాండిల్ యాంటీ స్మగ్లింగ్ టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ రాఘవరెడ్డి, పి.మధు తదితరులను జిల్లా ఎస్పీ అభినందించారు.

అన్నమయ్య జిల్లాలో కల్లుగీత కులాలకు

11 మద్యం షాపులు

కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో కల్లుగీత కులాలకు 11 మద్యం షాపులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కులాలకు సంబంధించి అత్యంత పారదర్శకంగా జిల్లాకు ప్రకటించిన 11 మద్యం షాపులను కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాలను కేటా యించడం జరిగింది. ఈ సందర్భంగా -5లో

గీత కులాలకు లాటరీ పద్దతిలో....

మద్యం షాపులు ఎంపిక

కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో గీత కులాలకు సంబంధించి 14 మద్యం షాపులకు లాటరీ పద్దతిలో ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కులాలకు లాటరీ పద్దతిలో 14 మద్యం షాపులు ఎంపిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తొలుత జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-2026 సంవత్సరంకు సంబంధించి మద్యం షాపులకు గీత కులాల ఎంపికకు లాటరీ ద్వారా పారదర్శక కేటాయింపు ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో గీత కులాల కు సంబంధించి ఈడీగ, గౌడ్, గౌండ్ల, గౌడ నాలుగు కులాలకు మద్యం షాపుల కేటాయింపుకు లాటరీ పద్దతి ద్వారా కులాల ఎంపిక ప్రక్రియ జరిగిందని అన్నారు. ఇందులో మైదుకూరు మున్సిపాలిటీకి ఈడీగ, వేముల మండలంకి గౌడ్, -5లో

కెఆర్ఎంబి సమావేశానికి ముందే ప్రభుత్వం

అఖిలపక్షంతో చర్చించాలి

- నీటి కేటాయింపుల్లో వాటా కోల్పోతే రాయలసీమపై ప్రభావం
- కెఆర్ఎంబి కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర -8లో

నగరంలో చెత్త ఎక్కడా నిల్వ ఉండకూడదు

కమిషనర్ మనోజ్‌రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరంలో ఈ చెత్త పాయింట్లు వద్ద చెత్త నిల్వ ఉండకూడదని ప్రజల నుండి చెత్త ప ఫిర్యాదులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ మనోజ్ రెడ్డి అధికారులను ఆదేశించారు శనివారం మార్నింగ్ విజిట్ లో భాగంగా రాజారెడ్డి వీధి కృష్ణ సర్కిల్, ఓల్డ్ మార్కెట్ మరియు మున్సిపల్ స్టేడియం శానిటేషన్ విభాగా అధికారులతో కలిసి సందర్శించారు. రాజారెడ్డి వీధి నందు పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ కంపాక్టర్ వెహికల్ ఏ సమయానికి మొదలైంది వారి యొక్క రూట్ మ్యాప్ లైవ్ వివరాలను గురించి చర్చించారు. కృష్ణ సర్కిల్ వద్ద జనసంచారం ఎక్కువగా -5లో

పెన్నా 'సాగు' తోంది !

- ఆక్రమణ స్థలంలో నీటి తడులు
- అధికారుల ఉదాసీనత తేటతెల్లం
- క్రిమినల్ చర్యలతో ఫలితం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : యర్రగుంట్ల-ప్రొద్దుటూరు రహదారి పోట్లదుర్తి సమీపంలోని పెన్నానది 906/1 ఎ సర్వే నెంబరులో ఆక్రమించుకున్న ఏటి పోరంబోకు సాగుకు సిద్ధమైంది. ఇక్కడ ఎర్రగుంట్ల నగర పంచాయతీ తాగునీటి సరఫరా వ్యవస్థ ఉన్న విషయం విదితమే. అయినప్పటికీ ఓ ఆక్రమణదారుడు ఈ స్థలాన్ని హస్తగతం చేసుకున్న వైనాన్ని విశాలాంధ్ర వెలుగులోకి తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. అలాగే కొందరు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు కూడా చేసి ఉన్నారు. అయినప్పటికీ ఆక్రమణదారుడు ఓ అడుగు ముందుకేసి పంటల సాగుకు వీలుగా నీటి తడులను శుక్రవారం ఆరంభించడం గమ నార్హం. ఇప్పటికే రెవెన్యూ, -2లో

సమష్టి కృషితో..

మెరుగైన పోలీసింగ్

రూరల్ పోలీసింగ్‌ను ప్రజలకు మరింత చేరువ చేస్తాం

జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఈ.జి. అశోక్ కుమార్ -4లో

లైంగిక వేధింపుల నివారణపై వీసీ కృష్ణారెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర- కడప రూరల్ : తీవ్ర లైంగిక ఆరోపణలు వున్న వీసీ కృష్ణా రెడ్డి లైంగిక వేధింపులు నివారణపై మాట్లాడడం సిగ్గుచేటని శుక్రవారం సిపిఐ కార్యాలయం హెూచిమిన్ భవన్‌లో మీడియా సమావేశంలో ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు కె.శివ శంకర్ అన్నారు. ఇన్చార్జి వీసీగా నియామకం అయిన కృష్ణారెడ్డి గతంలో కృష్ణ యూనివర్సిటీలో రిజిస్టర్‌గా పనిచేసి రెండు సంవత్సరాలు కాగా పలుకుబడితో మూడు సంవత్సరాలు చేసుకొని తన యొక్క అవినీతి, లైంగిక దురలవాట్ల వల్ల అక్కడ ఉన్న ఉద్యోగిలను, విద్యార్థులను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఒకటిన్నర సంవత్సరానికే ప్రభుత్వం తనపై కమిటీ వేసి సస్పెండ్ చేసిందన్నారు.. యోగి వేమన యూనివర్సిటీలో ప్రిన్సిపాల్‌గా ఉండి తన వైఖరి ఏమాత్రం మార్చుకోకుండా ఇదే పద్ధతుల్లో వ్యవహరించిన తీరు స్పష్టంగా యూనివర్సిటీ మొత్తం గమనించిందన్నారు. ఇలాంటి వీసీ కృష్ణారెడ్డి లైంగిక వేధింపుల నివారణపై మాట్లాడడం సిగ్గుచేటని వెంటనే యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీసీ కృష్ణా రెడ్డిని తొలగించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు అకిరానందన్, తేజ, జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర, అరుణ్, నాయకులు ఈశ్వర్ రెడ్డి, మస్తాన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

విశాలాంధ్ర- పులివెందుల: ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు.పులివెందుల అర్బన్ పరిధిలోని యరగుడిపల్లె లో ఫ్రైడే - డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే, మరియు లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబెట్ పిచికారీ చేసి ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ - యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రజలు దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయని లార్వా నిర్మూలన కొరకు ఫ్రైడే- డ్రైడే ని పాటించాలన్నారు. పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాల ను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలన్నారు. పనికి రాని ప్లాస్టిక్ సామానులు గాజు సీసాలను ఇంటికి దురంగా వేయాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త నాగమణి . ఆశా కార్యకర్తలు రాజమ్మ, నవనిత పాల్గొన్నారు.

లింగ వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

విశాలాంధ్ర- పులివెందుల: లింగ వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమిద్దా మని మహిళా మణులు పిలుపు నిచ్చారు. లింగాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలికాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక పుడు ఆడపిల్ల పుడితే ఇంట్లో మహాలక్ష్మి పుట్టిందని ఆనందించేవారు, కానీ నేడు ఆడపిల్ల భూమీమీదకు రాకుండానే భ్రూణహత్యల రూపంలో వారిని అంతమొందిస్తున్నారని, ఈ అంతరాన్ని దాటి కళ్ళుతెరిచి భూమీమీదకు వచ్చిన ఆడపిల్లలపై అడుగడుగునా వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. ఈపరిస్థితుల్లో మార్పురాకపోతే జనాభా సమతుల్యత దెబ్బతిని, జనజీవనం అస్తవ్యస్తమవుతుందన్నారు. బేటీ బచావో, బేటీ పడావో అనే నినాదాలతో విద్యార్థినీలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వికలాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రావణి, వెంకటలక్ష్మీ, అంగన్వాడి టీచర్స్ సుగుణ, శిరీష, అరుణ, నాగేశ్వరి, వనజ లక్ష్మీ, హైస్కూలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రవాణా శాఖలో మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలి: సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : రవాణా శాఖలో మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలని, లైంగిక వేధింపులకు పాల్పడుతున్న జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎ.చంద్రశేఖర్ రెడ్డిని ఉద్యోగం నుంచి తక్షణం తొలగించి, క్రిమినల్ కేసులను నమోదు చేయాలని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ, ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వల్ల భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా ఉప రవాణా శాఖా కార్యాలయం వద్ద నిరసన చేపట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకట శివ, భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మూడు నెలల కిందట కడపలో బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తమ శాఖ లో మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేధింపులకు పాల్పడుతుండటం దారుణమన్నారు. ఉద్యోగినిలతో వాట్సాప్‌లో చాటింగ్‌లు చేస్తూ, రాత్రుళ్ళు ఫోన్ లు చేస్తూ, చివరికి ఇళ్ల వద్దకు వెళ్ళిన కామాంధుడిని కాటికి పంపేంతవరకు కూటమి ప్రభుత్వం తగు కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కీచక అధికారిని రవాణా శాఖ హెడ్ క్వార్టర్ లో సరెండర్ మాత్రమే చేయడం సిగ్గు చేటని.. సర్వీస్ నుంచి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన చంద్రశేఖర్ రెడ్డి గత ఉద్యోగ చరిత్ర అంతా కేసులు, లైంగిక వేధింపుల చరిత్రేనని ఇలాంటి వారి పట్ల కూటమి ప్రభుత్వం మరియు సంబంధిత రవాణా శాఖ మంత్రి,ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం తగదన్నారు. బాధితుల ఫిర్యాదులు స్వీకరించి, లేకపోతే సుమోట గానైన తగు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రవాణా శాఖలో మరియు మరే ఇతర శాఖలలో, పని ప్రదేశాల్లో తోటి లేదా కిందిస్థాయి మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించకుండా, లైంగిక వేధింపులకు పాల్పడకుండా వెంటనే కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ నేత గొర్ల రెడ్డి,ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శివ నాగేంద్ర, మహిళా సమాఖ్య నాయకురాలు దేవి, సిపిఐ నాయకులు యేసు రత్నం, ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంచిన కూలి రేట్లు తక్షణమే అమలు చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : పౌరసరఫరాల సంస్థ హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంపుదల13 నెలలుగా గత జగన్ ప్రభుత్వం,ప్రస్తుత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం మూలంగానే గోడౌన్ లు మూసివేసి బంద్ చేయాల్సి పరిస్థితి నెలకొన్నదని ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాల్ల శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక పౌరసరఫరాల సంస్థ గోడౌన్ మూసివేసి బంద్ చేసి మోకాళ్ళ మీద నిలబడి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్లు పెంచాల్సి ఉండగా కూలి రేట్లు జీవోల కోసం హమాలీలు ఆందోళన చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. ఒప్పుకున్న కూలి రేట్లు జీవోను తక్షణమే విడుదల చేసి కూలీ రేట్లు అరియర్స్‌తో సహా అమలు చేయాలని కోరారు.రాష్ట్ర పౌరసరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా చర్చల్లో పాల్గొని ఆమోదించిన కూలీ రేట్ల పెంపుదలను 25/- రూపాయల నుంచి 28/- రూపాయలకు విడుదల చేసి సమ్మెను విరివింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు యు.జగదీష్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు షఫీఉల్లా,ముబారక్,ఫరీద్ బాబా,ఫిరోజ్ ఖాన్,సురేష్, వెంకటేష్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లి: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టిన రోజు సందర్భంగా వేంపల్లెలోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో టిడిపి నేతల సమక్షంలో కేక్ ను కట్ చేసి సంబరాలు చేపట్టారు. అలాగే టిడిపి కార్యకర్తలకు, అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వీరభద్ర, షేక్ మొహమ్మద్, తెలంగాణ పల్లి, దక్కు రమేష్, గోగుల మారుతి, నాగూరు గణపతి రెడ్డి, పి పి చంద్రాయుడు, ఎద్దుల రాము, గణేష్ నాయక్, గొద్దెళ్ళ శివ, షేక్ ఇలియాస్ వెంకట శివ డీలర్ ఈశ్వరయ్య యల్లాక్కు గారికొండయ్య శేషగిరి కుమ్మరంపల్లి రెడ్డయ్య బాలు పాల్గొన్నారు

కలిచెర్ల మూడవ వర్ధంతికి హాజరైన అభిమానులు

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలంలో కలిచెర్లలో ఉన్న తంబళ్లపల్లి మాజీ శాసన సభ్యులు కలిచెర్ల ప్రభాకర్ రెడ్డి మూడవ వర్ధనతి సందర్భంగా తాలూకా లోని కలిచెర్ల అభిమానులు కార్యకర్తలు అందరు కలిచెర్ల కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ కలిచెర్ల అని నినాదను చేశారు అప్పు తో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అక్కడికి వచ్చిన అందరికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ ఆర్ పార్టీ యాక్టివిటి సేకరటరీ మధుకర్ రెడ్డి మరియు తాలూకా కాంగ్రెస్ నాయకుడు చంద్ర శేఖర్ రెడ్డి మరియు తాలూక వై ఎస్ ఆర్ పార్టీ ఎంపీటీసీ సర్పంచ్ లు మరియు ఏం పిపి మరియు కార్యక్రతలు పాల్గొన్నారు.

..‘సాగు’తోంది

(మొదటి పేజీ తరువాయి)

పురపాలిక అధికారులు సదరు స్థలాన్ని పరిశీలించి వచ్చినప్పటికీ కంచెను తొలగించకపోగా పంటల సాగుకు సాహసించడం అధికారుల ఉదాసీనతను తేటతెల్లం చేస్తోంది. సదరు ఆక్రమణదారున్ని ప్రాధేయపడడం కన్నా పోలీసులకు ఫిర్యాదు చేసి క్రిమినల్ చర్యలకు అధికారులు ఉపక్రమించవచ్చు కదా అన్న ప్రశ్న సర్వత్రా ఉదయిస్తోంది. ఇప్పటికైనా అధికారులు ఆ దిశగా ముందుకు సాగుతారని ఆశిద్దాం.

కుష్టు నివారణపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బాకరాపురంలో కుష్టు నివారణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శాంతికుమార్, డిపిఎంఓ సుబ్బారెడ్డిల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కుష్టు లక్షణాలు, వాటి నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై వారు వివరించారు. ఈ సందర్భంగా పలువురు అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ వసతిగృహ విద్యార్థినీలకు కూడా వైద్యపరీక్షలు నిర్వహించారు.

ఘనంగా షష్టి ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర - రామాపురం: మండలంలోని నీలకంఠరావుపేట గ్రామం సమీపంలో వెలసిన శ్రీ దర్బార్ సాయి నగరంలో దర్గా స్వామీజీ ఆరాధన ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి గంగపూజ. కలశం పూజ. పుణ్యవచనం. రుద్రాభిషేకం. మంగళ హారతి. సాయంత్రం ఉయ్యాల ఉత్సవం జరిగాయి. సాయంత్రం రుద్రాభిషేకము పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరు చెందిన వేద పండితులచే పూజ కార్యక్రమం జరిపినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

వైభవంగా కుంకుమార్చన శాంతి హెూమం

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మనవరాలైన జగన్మాత ఈశ్వరి దేవి ఆలయంలో ఉదయం తెల్లజాలం నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆలయ మఠాధిపతులు శ్రీ శ్రీ వీర శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కొవ్వూరు వాస్తవ్యులు వీరబ్రహ్మేంద్రస్వామి వారి భక్తి బృందం ప్రత్యేకంగా బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టి అనంతరం జగన్మాత ఈశ్వరి దేవి ఆలయంల పెద్ద ఎత్తున మహిళలతో కలిసి ఈశ్వర్ దేవి ఆలయం ప్రాంగణాలలో సామాజిక కుంకుమార్చన శాంతి హెూమం కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం భక్తులకు మధ్యాహ్నం రాత్రికి ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు వారికి ప్రత్యేకంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జగన్మోహన్ రెడ్డి భక్తులు కొరకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు

వరి పంట పొలాలు పరిశీలన

విశాలాంధ్ర–యర్రగుంట్ల : మండల పరిధిలో ని ఇల్లూరు, చిన్నదండ్లూరు గ్రామాల పరిధిలో రైతులు సాగు చేసిన వరి పంటను శుక్రవారం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎ.వి.నర సింహారెడ్డి, మండల వ్యవసాయా ధికారి ఎన్. శ్రీకాంత్‌రెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల తో జింకుదాతు లోపం వలన పంట ఎదుగుదల తక్కువగా ఉందని పేర్కొన్నారు. నివారణకు మందుల పిచికారికి వ్యవసాయాధికారులు రైతులకు సూచనలు చేశారు. రబీ పంటలైన శనగ, మినుము, నువ్వులు, పెసర వంటి వాటికి రైతులు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో ఆయా గ్రామాల రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీలకు న్యాయం చేయండి

విశాలాంధ్ర–యర్రగుంట్ల : ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఏపీ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక సివిల్‌సప్లయర్స్ గోడౌన్ వద్ద శుక్రవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగుమతులు, దిగుమతులను ఆపివేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ హమాలీ వర్కర్ల కూలి రేట్లు ప్రతి రెండేళ్లకు ఒకమారు పెంచాల్సి ఉండగా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. శ్రమను దారపోయడం ద్వారా వచ్చే కనీస వేతనాలతో జీవితాన్ని గడపాల్సి న వర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శరత్, ఉమాపతి, తిరుపతి, సుధాకర్, జయరాజు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర–రామాపురం: మహిళలు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని డిసిపిఓ వినోద్ కుమార్. పద్మా వతిలు అన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాల గువ్వలచెరువు ఉర్దూ పాఠశాలలో శుక్రవారం లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టు పరిధిలోని జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలను అలాగే విద్యార్థుల కు గుడ్ టచ్. బ్యాడ్ టచ్ విద్య ఆరోగ్యం పౌష్టిక ఆహారం ప్రాముఖ్యత గురించి తెలిపారు. బాల్యా వివాహాల చట్టం గురించి విద్యార్థులకు తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే 1098.100.112.181 నెంబర్లకు తెలపాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి. ఉపాధ్యాయులు సూపర్వైజర్లు పద్మజ. హుస్సేన్ అమ్మ సుజాత సిబ్బంది రజిని అంగన్వాడీ వర్కర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తులసిరెడ్డిని కలిసిన కమలాపురం కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర–వేంపల్లి: కమలాపురం నియోజక వర్గ కాంగ్రెస్ సమ న్వయ కర్త మీగడ అశోక్ రెడ్డి శు క్రవారం వేంపల్లి లో రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కమలాపురం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తీసు కోవలసిన చర్యలపై చర్చించారు. గతం లో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గ్రామం లో కనిపి స్తాయని ,వాటిని ప్రజలకు గుర్తు చేయాలని తులసి రెడ్డి అన్నారు. ప్రత్యేక హోదా,కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం కాంగ్రెస్ తోనే సాధ్యమన్న విషయాన్ని ప్రజల లోకి బలంగా తీసుకు పోవాలన్నారు. ఈ భేటీలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,మహబూబ్ భాష,మైసూరా రెడ్డి,,మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజ స్థాపనకు రాజ్యాంగమే కీలకం: కాంగ్రెస్

విశాలాంధ్ర–పులివెందుల: సమసమాజ స్థాపన కు భారత రాజ్యాంగమే కీలకమని, అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ పులివెందుల సమన్వ యకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కేంద్రం మంత్రి అమిత్ షా అవమానించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జైబాపు జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీ పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి, జిల్లా అధ్యక్షు రాలు విజయ జ్యోతిల ఆదేశాల మేరకు తాను పట్టణ పరిధిలోని పలు పాఠశాలలు కళాశాలలను శుక్రవారం సందర్శించానన్నారు. భారత రాజ్యాం గం విలువలు, హక్కులు, బాధ్యతలు తదితర అంశాలను విద్యార్థులకు వివరించానన్నా రు. గత పదిహేళ్లుగా బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం సరిగ్గా అమలు చేయని కారణంగా దేశంలో అనిచ్చితి నెలకొందన్నారు. ఇటీవల కాలంలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రతిపక్ష పార్టీల నాయకులను ఉద్దే శించి అంబేద్కర్ పేరును పదేపదే ప్రస్తావించడం కంటే అదే దేవుడిని స్మరించుంటే పుణ్యం వస్తుందని వ్యాఖ్యలు చేయడం, ఆ వ్యాఖ్యల పట్ల ఆ పార్టీ ఎంపీలు వికటాహాసంగా పగలబడి నవ్వడం వంటి సంఘటన దేశ ప్రజలను ఆందోళనకు గురి చేసింద న్నారు.. అమిత్ షా వ్యాఖ్యలు బట్టి చూస్తే కచ్చితం గా మన భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్లు స్పష్టమవుతుంద న్నారు. మన భారత రాజ్యాంగ విలువలను కాపాడేందుకు, హక్కులను పరిరక్షించు కునేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమైందని తెలిపారు. ఇందులో భాగంగా భారత రాజ్యాంగం పట్ల మరింత లోతుగా అవగాహన కల్పించేందుకు తాము ఈ కార్యక్రమం చేపట్టినట్లు, ఈ కార్యక్రమానికి పౌరవరుల నుంచి విశేష స్పందన లభిస్తోందని తిరుపాల్ రెడ్డి వెల్లడించారు.

పిచ్చికుక్కలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర–రామాపురం: పిచ్చికుక్కలు దాడి చేస్తే ఆ గాయాన్ని వెంటనే సబ్బుతో శుభ్రంగా కడగాలని దగ్గరలో ఉండే పశువుల వైద్య అధికారుల దగ్గరికి తీసుకువెళ్లాలని ర్యాబిస్ ఇంజక్షన్ వేయించా లని విజయవాడకు చెందిన ప్రణాళిక విభాగం పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకట్రావు అన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల ఉత్సవాలలో భాగంగా మండలంలోని చిట్లూరు గ్రామం పంచాయతీలోని మజ్జిగ వాండ్ల పల్లెలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిచ్చికుక్క పశువులను. మేకలను. గొర్రెలను. దాడి చేసిన రోజు మూడవ రోజు. ఏడువ రోజు. 14వ రోజు. 28వ రోజు. క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. అనంతరం పశువుల ఆరోగ్య శిబిరంలో ఆయన పాల్గొని 13 గర్భ కోశ వ్యాధి సమస్యలకు ప్రాథమిక చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గుణశేఖర్ పిల్లై. ఉపసంచాలకులు డాక్టర్ మాలకొండయ్య. సహాయ సంచాలకులు సుధీర్ నాథ్ బెనర్జీ మండల పశు వైద్య కారి ప్రవీణ్ కుమార్ రెడ్డి పశుసంవర్ధక శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలు అక్రమకేసులు అనడం సిగ్గుచేటు

విశాలాంధ్ర – బద్వేలు : భూ కబ్జాల ఆరోపణలతో బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్ స్వామి అరెస్టు అయిన రెండు నెలల తర్వాత బెయిల్ పై విడుదలైన సంద ర్భంగా వైయస్సార్సీపి నాయ కులు మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నా రు. అనడం సిగ్గుచేటు అని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. బద్వేల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోపాల్ స్వామి పేదల పక్షాన పోరాటం చేసి జైలుకు వెళ్లలేదని దళితుల, నిరుపేదల భూములు కాజేసి అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్లి ఇప్పుడు నీతి వాక్యాలు చెబుతున్నాడని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అయినా అక్రమ కేసులు పెట్టి వేధించే సంస్కృతి మాకు గానీ మా పార్టీకి గాని లేదని, పేదల పక్షాన నిలిచి వారికి న్యాయం చేయడం మాత్రమే తెలుసునని వారు ఈ సందర్భంగా తెలిపారు. నిజంగా తాము కక్షా రాజకీయాలు చేయాలను కుంటే అక్రమ కేసులు పెట్టాలనుకుంటే వైసీపీ నాయకులు ఒక్కరు కూడా బయట తిరిగే వాళ్ళు కాదు అని హెచ్చరించారు. వైసీపీ నాయకుల అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా బయట పడుతుంటే జనంలో తిరిగే ధైర్యం లేక ఇటువంటి ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నా రని ఆయన విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ కూటమి అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోషన్న, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంగల్ రెడ్డి,బి. రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాపరెడ్డి, బిగ్ బాస్, సుబ్బరాయుడు యాదవ్, సింగరయ్య, లాయర్ ప్రసాద్, సింగసాని విజయ్ కుమార్, రమణ యాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

దూడలకు నట్టల నివారణ వైద్య శిబిరం

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని ముడమాలపంచాయతీ లోని గ్రామం లో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమం ఉద్దేశించి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు అధికారి వారి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయితీలలో ఈనెల 20 నుండి 31 వరకు లేక దూడలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని స్థానిక తెలుగుదేశం ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ఆ పంచాయతీలలో పశువులకు వైద్య శిబిరాన్ని నిర్ణయించడం జరుగుతుందని సర్పంచ్,వేమిరెడ్డి బాల చెన్నమ్మ, తో కలిసి దూడల నివారణ కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో పెద్దిరాజుపల్లి పశువైద్యాధికారులునిత్యానంద్, శిరీష,మరియు సచివాలయ లో పని చేసే పశు సంవర్ధక సహాయకు లు, రైతులు టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

27న చలో కడప కలెక్టరేట్

విశాలాంధ్ర – బద్వేలు : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇల్లు లేని నిరుపేదలకు ఇస్తామని చెప్పడం జరిగింది. ఆ హామీలు నెరవేర్చాలని ఈనెల 27వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని. ఈ కార్యక్రమానికి బద్వేల్ పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలు ఇప్పటికే అప్లికేషన్లు పెట్టుకున్నారని వారందరుతరలిలా రావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక జెవి భవనం నందు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకట రమణ. వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజ్ పట్టణ నాయకులు రమణయ్య. నాగ సుబ్బయ్య. సుబ్బారెడ్డి.నరసయ్య మల్లేష్.ఓబులపతి. రమణ. పాల్గొన్నారు.

ఘనంగా బాలికల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – బద్వేలు : జనవరి 24 తారీఖున జాతీయ బాలికల దినోత్సవం మన దేశమును జరుపుకొనుటమైనది.విద్యా, ఆరోగ్యము సమానత్వము ద్వారా బాలికల సాధకరత రితివృత్తాన్ని ఏదాది ఉంటుందని పేర్కొనడమైనది. భారతీయ సమాజంలో బాలికలను ఎదుర్కొంటున్న సవాలపై గురించి అవగాహన కలిగించడం క్షీణిస్తున్న లింగ నిష్పత్తి సమస్యపై దృష్టి పెట్టి తెలియజేయ డమైనది. 2008 వ సంవత్సరము మహిళా అభివృద్ధి మంత్రిత్వ శాఖ తొలిసారిగా జాతీయ బాలికల దినోత్సవం అమలు చేయ డం జరిగింది.. ఈ కార్యక్రమం నందు ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉపాధ్యా యురాలు హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏఎన్ఎం వై చెన్నమ్మ ఆశ, అనిత, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల రవి

విశాలాంధ్ర–సంబేపల్లె: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర అని తెలుగు యువత నాయకులు పొత్తూరు అశోక్ చౌదరి టిడిపి నాయకులు పేర్కొన్నారు. పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సంబేపల్లెలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరి కాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రేపన శివప్రసాద్, ఎంపీటీసీ రామరాజు, ఉప సర్పంచ్ హేమంత్, నాయకులు సుబ్బరాజు యాదవ్, భయ్యా రెడ్డి, ఆలం భాష ఖాదర్ హుస్సేన్, కొండమల్ల రామచంద్ర నాయుడు, పోలు రెడ్డప్ప నాయుడు, భాస్కర్ పాల్గొన్నారు.

సిబ్బంది సమష్టి కృషితో మెరుగైన పోలీసింగ్

- రూరల్ పోలీసింగ్‌ను ప్రజలకు మరింత చేరువ చేస్తాం

:జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఈ.జి. అశోక్ కుమార్

విశాలాంధ్ర-కడప : జిల్లా నూతన ఎస్.పి గా ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా పోలీస్ కార్యా లయంలో పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్.పి మీడియాతో మాట్లాడారు. కడప జిల్లా కు ఎస్.పి గా రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతపురం జిల్లా నార్పల తమ స్వగ్రామమని, తమ తల్లిదండ్రులు సుబ్బయ్య, సావిత్రమ్మ లకు తాను రుణపడి ఉంటానన్నారు. తాను 2010 సం,లో గ్రూప్ వన్ పరీక్ష ద్వారా డి.ఎస్.పి గా ఎంపికైన తర్వాత వివిధ ప్రాంతాలలో విధులు నిర్వర్తించడం జరిగిందని, అందులో భాగంగా 2014 సం నుండి 2017 సం. వరకూ దాదాపు 2 సం.ల 10 నెలల పాటు కడప సబ్-డివిజనల్ పోలీస్ అధికారిగా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో హోమ్ గార్డు స్థాయి నుండి జిల్లా ఎస్.పి వరకూ సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. మహిళలు, చిన్నారులు పట్ల అఘాయిత్యాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. అలాంటి నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని, కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. జిల్లాలో ఉన్న ప్రజలు జిల్లా ఎస్.పి కార్యాలయానికి రావడానికి ఎలాంటి సంకోచానికి గురికావాల్సిన అవసరం లేదన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజల కు అవగాహనా కల్పించ డానికి మరింత కృషి చేస్తామన్నారు. రూరల్ పోలీసింగ్ ను ప్రజలకు మరింత చేరువ చేస్తామ న్నారు. మేధావులు, మీడియా, ప్రజల భాగస్వామ్యంతో ఫ్రెండ్లీ పోలీసింగ్ అందిస్తామన్నారు. తప్పు చేసిన వారికి, తప్పు చేయని వారికి మధ్య తేడా ఏమిటో చెప్పేలా పోలీసింగ్ ఉంటుందన్నారు. తనపై నమ్మకంతో కడప జిల్లా ఎస్.పి గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర డి.జి.పి సి.హెచ్ ద్వారకా తిరుమల రావు గారికి ఎస్.పి కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్ కు అనుసంధానం చేయడ మనే ఆలోచనను జిల్లాలో అమలుచేసేందుకు కృషి చేస్తా మని ఎస్.పి తెలిపారు. అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకా ష్ బాబు అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య ఉన్నారు.

ఏ సమస్యనైనా మనోధైర్యంతో ఎదుర్కోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: విద్యార్థులు ఏ సమస్య నైనా మనో ధైర్యం తో ఎదుర్కోవా లని వైసీపీ విద్యార్థి విభాగం నాయకుడు రామలక్ష్మణ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నారాయణ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మనో ధైర్యం నింప డం కోసం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు యువతులు మానసి క సమస్యలకు పరిష్కారం ఉంటుం దని ఎవరు కూడా ఒత్తిళ్లకు లోనై తమ నిండు జీవితాలను బలి చేసుకోవా ల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మానసిక వొత్తిల్లను తగ్గించుకోవడానికి, జ్ఞాపక శక్తిని పెంపొందించు కోవడానికి మార్గాలను సూచించారు. తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉంటాయన్నారు. యోగా, ధ్యానంతో మానసి కంగా ఒత్తిళ్లను, ఎలాంటి ఇబ్బందులనైనా జయించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -రాజంపేట: పశు వైద్య శిబిరాల నిర్వహణ లో భాగంగా శు క్రవారం రాజంపేట మండలం ఆకేపాడు పంచాయితీ పరిధిలోని కట్టకిందపల్లి ,పెద్దూరు, అర్చన పల్లి, రామి రెడ్డి గారి పల్లి, ఊటుకూరు పంచాయితీ పరిధిలోని కొండ్లోపల్లి, ఊటుకూరు, గాలి వారి పల్లి ,భువన గిరి పల్లి గ్రామాల్లో పశువైద్యాధికారులు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి పశువులకు, దూడలకు, మేకలకు, గొర్రెలకు ప్రస్తుత వైద్య సేవలు అందించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశ పెడు తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులందరూ చక్కగా సద్వినియోగం చేసుకొని వారి పశు వులకు, జీవాలకు, దూడలకు, మేకల కు వైద్య సేవలు చేయించుకొని ఉచితంగా మందులు పొందాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎం.వరదయ్య, జేవిఓ ప్రియాం క ,ఏ హెచ్ ఏ రాజేంద్ర ,ఏహెచ్ఏ పవన్ కళ్యాణ్, ఏ హెచ్ హెచ్ గంగరాజు, ఏ హెచ్ ఏ సుదర్శన్ రెడ్డి, ఏ వి వెంకట సుబ్బయ్య, ఎల్ఎస్ఏ ఆనంద్‌బాబు, పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏవో

విశాలాంధ్ర - ముద్దనూరు : మండలంలోని పెద్ద దుద్యాల గ్రామంలో సాగు చేసిన శనగ మరియు నువ్వు పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు తెలిపినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పంటలను పరిశీలించి నువ్వు పంటలో సస్య రక్షణ చర్యలు పాటించాలని తెలిపారు.రసం పీల్చే పురుగుల ఉధృతి నివారణకు గాను వేప నూనె ను 5 యమ్.యల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపా రు. అలాగే రబీ లో పంటలు సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి అని సూచించారు.రైతులు ఈ కేవైసి తప్పనిసరిగా చేసుకోవాలి అని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం ప్రతి రైతు లబ్ధి పొందాలి అని అన్నారు.ఖరీఫ్ కంది పంట సాగు చేసిన ప్రతి రైతు ఆర్ యస్ కె లో సిబ్బందిని సంప్రదించి కందులు ప్రభుత్వం నకు అమ్ముకోవడానికి తమ పేర్లు,వివరాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.

పెంచిన కూలి రేట్లు తక్షణమే అమలు చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర -రాజంపేట:సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంపుదల13 నెలలుగా గత జగన్ ప్రభుత్వం ప్రస్తుత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం మూలంగానే గోడౌన్స్ మూసివేసి బంద్ చేయాల్సి పరిస్థితి నెలకొన్నదని ఏఐటియుసి పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ తెలిపారు. శుక్రవారం రాజంపేట సివిల్ సప్లై గోడౌన్ వద్ద రాష్ట్రవ్యాప్త సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ పిలుపులో భాగంగా సివిల్ సప్లయ్ గోడౌన్ మూసివేసి బంద్ చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సికిందర్ మాట్లాడుతూ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్లు పెంచాల్సి ఉండగా కూలి రేట్ల కోసం ఆందోళనలు ఒప్పుకున్న కూలి రేట్లు జీవోల కోసం ఆందోళన చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ స్వయంగా చర్చల్లో పాల్గొని ఆమోదించిన కూలీరేట్ల పెంపుదలను 25/- రూపాయల నుంచి 28/- రూపాయలకు కూలీరేట్ల పెంపుదల విడుదల చేసి సమ్మెను విరివింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జమాల్, సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సూరి, కార్యదర్శి రాఘవేంద్ర, నాయకులు ప్రసాద్, కోదండం, చౌదయ్య, ఈశ్వర, రామాంజనేయులు, వెంకటేష్, గంగన్న, వీరన్న, కోమటి, శీను తదితరులు పాల్గొన్నారు.

జూదం ఆడుతున్న వారిని అరెస్ట్

విశాలాంధ్ర -ముద్దనూరు : మండల పరిధిలోని చిన్నకతేరపల్లె గ్రామంలో జూదం ఆడుతున్న వారిని అరెస్ట్ చేశామని ఎస్ .ఐ మైనుద్దీన్ తెలిపారు . ఎస్ .ఐ తెలిపిన వివరం ప్రకారం రాబడిన సమా చారం మేరకు ఎర్రగుంట్ల మండల ము కోదూరు గ్రామానికి చెందిన బండి శివ శంకర్‌రెడ్డి అను అతనితో నలుగురు కలిసి చిన్నకతేరపల్లె గ్రామంలో పడమర దిశన, కొండ ప్రాంతంలో , చీకి చెట్ల క్రింద జూదం ఆడుతుండగ వారిని అదుపు లోకి తీసుకొని వారి వద్ద నుండి రూ, 1,16,200/- నగదును స్వాధీన పరచు కొని కేసునమోదు చేశామని ఎస్ .ఐ మైనుద్దీన్ తెలిపారు .

అంగన్వాడి సమస్యలపై పోరాటం చేస్తాం

విశాలాంధ్ర -కడప కార్పొరేషన్ : వైయస్సార్ సీపీ అంగన్వాడి నగర అధ్యక్షురాలుగా నాపై నమ్మకం ఉంచి పదవిని ఇవ్వడం వలన పార్టీకి విధేయు లుగా పని చేస్తా నని నిరంతరం అంగన్వాడి సమస్యలపై పోరాటం చేసి ఎప్పటికప్పుడు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నా వంతు కృషి చేస్తానని అంగన్వాడి నగర అధ్యక్షురాలు పి. చైతన్య. అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్సీపీ అంగన్వాడీ నగర అధ్యక్షురాలు గా నియామకానికి సహకారం ఇచ్చిన కడప మేయర్ సురేష్ బాబు , మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ఎంపి అవినాష్ రెడ్డి వైఎస్ ఆనిల్ రెడ్డి యూత్ పల్లెకొండు సంపత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపి తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి అంగన్వాడీ సమస్య లపై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి న్యాయం చేస్తూ మళ్లీ జగనన్న ను ముఖ్యమంత్రి చేసుకోడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్న మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాయచోటి నియోజక వర్గంలో రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకు లు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఎస్ఎన్ కాలనీలోని టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చౌకబారు ఆరోపణలు చేయడం బాధాకరం అన్నారు. శ్రీకాంత్ రెడ్డి 15 సంవత్సరాలు పాటు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కన్నా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నాయకత్వంలో ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. నియోజకవర్గంలో రూ. 290 కోట్ల వ్యయంతో 28 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు త్వరలో టెండర్లు పిలవనున్నారా న్నారు. అసంతృప్తి కాలువ నిర్మాణం చేపడతామన్నారు. వెలిగల్లు , నాగిరెడ్డి రిజర్వాయర్లకు ఎత్తిపోతలతో నీటిని నింపుతామన్నారు. అందులో బాగంగా ప్రతి చెరువుకు ప్రతి ఎకరాకు ఈ ఐదు సంవత్సరాలలో సాగునీరుతో సస్యశ్యామలం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు సర్వారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గాజుల ఖాదర్ భాష,చెన్నూరు అన్వర్ భాష, అర్చన విద్యాసంస్థల అధినేత మదన్మోహన్ రెడ్డి,మాజీ సర్పంచులు నాగేశ్వర్ నాయుడు, వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు శివ ప్రసాద్ రెడ్డి, కొండా భాస్కర్ రెడ్డి,టీడీపీ నాయకులు అనుపల్లి రాంప్రసాద్ రెడ్డి,రవీంద్రారెడ్డి, మదనమోహన్, చిన్న రెడ్డయ్య యాదవ్, జాఫర్ అలీ,విష్ణువర్ధన్ రెడ్డి బొగ్గుల భాష, పాల్గొన్నారు.

వైసిపి నాయకులకు కొమ్ముకాసే అధికారులపై చర్యలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైసిపి నాయకుల కు కొమ్ముకాస్తున్న కార్పొరేషన్ అధికారులపై చర్యలు తప్పవని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి హెచ్చరిం చారు. ద్వారకా నగర్ లోని ఆమె నివాసంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడు తూ కడప అభివృద్ధిపై పలు శాఖల అధికారులతో సమీక్ష చేశామని తెలిపారు. రూ.8 కోట్లతో బుగ్గవంక సుందరీకరణకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. అడ్డంకిగా తయారైన విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు తొలగింపు పై అధికారులతో సమీక్షించామని చెప్పారు. నగరం చిన్నది, జనాభా అధికం, నగరంలో చెత్తా చెదారం పెరిగి పోతోందని, పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు. ఇటీవల సిఎం చంద్రబాబు జిల్లా పర్యటనలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పై ఒక స్పష్టమైన ఆదేశాలు చేశారని అన్నారు. పారిశుధ్యం అధ్వాన్నం గా ఉండటం వల్లే అనేక రోగాలకు కారణమవుతుందని, జబ్బులకు ప్రజలు వృధాగా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుం దని చెప్పారు. పెద్ద ఎత్తున అక్రమ కట్టడా లు వెలిశాయని, ప్రజలు కూడా స్వచ్ఛం దంగా ఆక్రమణలు తొలగిం చాలని కోరారు. ఆరేళ్లుగా నిరుపయోగం గా ఉన్న టిట్కో ఇళ్లకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి లబ్ధి దారులకు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామ న్నారు. నీటి సరఫరా, రోడ్లు, కాలువల నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. గత పాలకులతో కుమ్మక్కై కొంద రు అధికారులు ఇష్టాను సారంగా వ్యవహరి స్తున్నారు. అనుమతి లేని లే అవుట్లు పై చర్యలు తప్పవని హెచ్చరిం చారు. నిరు పేదలు, చిన్న వర్గాల వారు పన్ను చెల్లించ పోతే ఊరుకోని అధికారులు, కొందరికి ఎందుకు పన్ను మినహాయింపు ఇచ్చారో అర్థం కావడం లేదన్నారు. దీనిపై వివరాలు తీయమని అధికారులను ఆదేశించానని అన్నారు. నెల రోజుల్లో పన్ను మినహాయిం పు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. రెండు నెలల కొకసారి నగర అభి వృద్ధిపై సమీక్ష చేమని.వచ్చే సమీక్ష నాటికి నేటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై పురోగతిని పరిశీలిస్తామని తెలిపారు.

వైసీపీ ఆర్టీఐ విభాగం నగర అధ్యక్షులుగా పఠాన్. తౌహిద్ ఖాన్ నియామకం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప అసెంబ్లీ నియోజక వర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించారు. ఇందులో భాగంగా ఆర్టీఐ విభాగం కడప నగర అధ్యక్షునిగా జగన్ మోహన్ రెడ్డి వీరాభిమాని యువ ఆడిటర్, పఠాన్. తౌహిద్ ఖాన్ ని నియమిం చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తౌహిద్ ఖాన్ మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీ కోసం పనిచేస్తున్నాని, జగన్ మోహన్ రెడ్డి వీరాభిమానిని, పార్టీకి చేసిన సేవలను గుర్తించి నా మీద నమ్మకంతో ఈ పదవికి నన్ను నియమించినందుకు వైఎస్ఆర్సీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, కడప నగర అధ్యక్షులు, మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి , కడప ఎంపీ అవినాష్ రెడ్డి , కడప నగర మేయర్ సురేష్ బాబు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అలాగే తనని గుర్తించి పదవి ఇచ్చినందుకు ఎల్లవేళల పార్టీ కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు..

రోడ్డు నిర్మాణం పనులను అడ్డుకున్న ప్రజలు

విశాలాంధ్ర-నందలూరు : నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచా యతీ పరిధిలోని ఇసుకపల్లికి పోయే రోడ్డు వేయడానికి శుక్రవారం పనులు ప్రారంభించడం తో ఆ రోడ్డుకు అనుసంధానంగా ఉండే మధురచారి వీధి ప్రజలు మాజీ వార్డు మెంబర్ తోట శివశంకర్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ రోడ్డు వేస్తే మా రోడ్డుతో కలిపి వేయండి లేదా వేయవద్దు అని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాల నుండి నుండి వర్షం పడితే రోడ్డు పై నీళ్లు నిలబడుతున్నాయి అని ఎన్నిసార్లు పంచాయతీ వారికి మొర పెట్టుకున్న రోడ్డు వేయలేదని, ఇప్పుడు ఈ రోడ్డు వేస్తే మా ఇండ్లలోకి నీళ్లు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటామని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యకి పరిష్కారం చూపి తరువాత రోడ్డు వేయండి అని పట్టుబట్టారు. అనంతరం కాంట్రాక్టర్తో మాజీ వార్డు సభ్యుడు తోట శివ శంకర్ మాట్లాడి అభివృద్ధి పనులను అడ్డుకోవడం మా ఉద్దేశ్యం కాదని, తమ సమస్యకు పరిష్కారం దొరకాలి అని, తాత్కాలిక పరిష్కారంగా మధ్యలో రోడ్డు కొంత భాగం వేయకుండా తరువాత వేయాలని సూచించి పనులను ప్రారంభించారు.

విద్య అందించడంలో సమిష్టి విద్యాలయ పాత్ర కీలకం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని విద్యార్థిని విధ్యార్థులకు సులభమైన పద్ధతిలో మెరుగైన విద్య అందించ డంలో సమిష్టి విద్యాలయ పాత్ర కీలకం అని నందలూరు ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి కొనియాడారు.సమిష్టి విద్యా లయ కరస్పాండెంట్ కరీముల్లా ఖాన్ తో విచ్చేశారు.కోడూరు టౌన్ ఆర్ ఎస్ రోడ్డులోని స్టేట్ బ్యాంక్ సమీపంలోని సమిష్టి విద్యాలయంలో శుక్రవారం జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఎంపిపి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బలహీనతలను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి వారిలో చైతన్యం తీసుకురావాల న్నారు. విద్యార్థులకు కుశల ప్రశ్నలు వేసి సంతోష పరిచారు. అధ్యాపక బృందం పనితీరు పట్ల ఎంపిపి సంతృప్తి వ్యక్తం చేశారు.సమిష్టి విద్యాలయ యాజమాన్యం అధ్వర్యంలో ఎంపిపి కి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సమిష్టి విద్యాలయ యాజమాన్యం, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈడిగలకు బ్రాందీ షాపులు కేటాయించాలి

విశాలాంధ్ర -ఒంటిమిట్ట : తెలుగుదేశం ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 13 ప్రకారం గీతకుల కార్మికులకు గీత కులాల వారికి 335 మద్యం షాపు లు కేటాయించగా అందులో కడప జిల్లాకు 14 షాపులను ప్రభుత్వం కేటాయిం చిందన్నారుకాగా కడప జిల్లాలో అసలు లేని గౌడ, గౌడ, గౌండ్ల, కులాల వారికి 6 షాపులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నేడు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎక్సైజ్ అధికారులు కేటాయించి, ఈడిగ సంఘం నాయకుల అభ్యంతరాలను పక్కన పెట్టారని రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థ మాజీ డైరెక్టర్, ఉమ్మడి కడప జిల్లా ఈడిగ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కొమరా వెంకట నరసయ్య ఒంటి మిట్టలో శుక్రవారం జరిగిన విలేకరు సమావేశంలో పేర్కొన్నారు. జిల్లా లోని కడప మున్సిపల్ కార్పొరేషన్, పులివెందుల మున్సిపాలిటీ, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ, మైదుకూరు మున్సిపాలిటీ లకు గౌడ్ కులస్తులకు కేటాయిస్తూ అధికారులు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు అలాగే కాజీపేట మండలాన్ని గౌండ్ల కులానికి , వల్లూరు మండలాన్ని గౌడ కులానికి మద్యం షాపును కేటాయిస్తున్నట్టు అధికారులు ప్రకటిం చారని పేర్కొన్నారు. శు క్రవారం జరిగిన సమా వేశంలో కలెక్టర్కి ఈ విషయ మై ముఖాముఖి ఫిర్యాదు చేసి నా అధికారు లు స్పందిం చకపోవడం చాలా బాధా కర విషయం అన్నారు. రాయలసీమ వ్యాప్తంగా ఈ డీగ కులాల వారే ఉన్నారని, కొందరు ఈ డీ గ కులస్తులు తమ పేరు ప్రక్కన గౌడ అని పెట్టుకోవడం జరిగిందని ఎందుకంటే అధికారికంగా ప్రకటించిన గౌడ కులంలో ఈడిగ, శ్రీ సయన, శెట్టిబలిజ ,యాత , కులస్తులు ఉన్నారని కొమర వెంకట నరసయ్య అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎక్సైజ్ పాలసీపై నోటిఫికేషన్ విడుదల కాకముం దే లేని కులాల వారికి షాపులు కేటాయించకుండా , ఈడిగ కులస్తులకు మాత్రమే కడప జిల్లా లోని 14 షాపులను కేటాయించాలని ఎక్సైజ్ మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర గారికి తగిన ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర మాజీ డైరెక్టర్ వెంకట నరసయ్య విజ్ఞప్తి చేశారు. ఒంటిమిట్టలోజరిగిన విలేకర్ల సమావేశంలో జరిగిన జిల్లా ఈడిగ సంఘం నాయకులు రేవెల్ల బాలములయ్య పాల్గొనడం జరిగింది.

..11 మద్యం షాపులు

(మొదటి పేజీ తరువాయి) కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కల్లుగీత వారికి సంబం ధించి కేటాయించిన 11 మద్యం షాపులను ప్రభుత్వ నిబంధనల మేరకు కల్లుగీత సామాజిక వర్గం లో ఉపకులాలైన గౌడ్, ఈడిగ, గౌడ్, గౌండ్ల నాలుగు ఉప కులాలకు బహిరంగంగా లాటరీ పద్ధతిలో షాపులు కేటా యించడం జరిగింది. రాయచోటి, మదనపల్లి, రాజంపేట మున్సిపాలి టీలు, అలాగే మండలా లకు ఈ 11 షాపులు కేటాయిం చబడ్డాయి. ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా బహిరంగంగా ఆ వర్గాలకు సంబం ధించిన పెద్దలు మీడియా ప్రతి నిధుల సమక్షంలో లాటరీ పద్ధతిలో వీడియోగ్రఫీ చేస్తూ నిర్వహించాం. షాపుల కేటాయిం పు పై ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ పత్రా లను జారీ చేస్తుం దని, ప్రభుత్వ మార్గదర్శక రమేరకు తదుపరిచారు లు తీసుకో వడం జరుగు తుందని కలెక్టర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, కల్లుగీత ప్రతినిధులు పాల్గొన్నారు.

.. చెత్త ఎక్కడా నిల్వ ఉండకూడదు

(మొదటి పేజీ తరువాయి) ఉన్నందువలన లిటరల్ ఫ్రీ రోడ్లుగా చేయాలని ఎక్కడ కూడా వ్యర్థాలను వేయకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. బికెం స్ట్రీట్ నందు ఉన్నటువంటి పాయింట్లు పరిశీలిస్తూ ఎక్కువగా రద్దీ ఉన్న ప్రాంతం కావున తెల్లవారుజామునే ఈ యొక్క పాయింట్లు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని ఓల్డ్ మార్కెట్ ను పరిశీలించిన మాంసపు దుకాణాల వద్ద ఉన్నటువంటి డ్రైనేజీ నుండి వ్యర్థాలతో నీటి ప్రవాహం ఆగిపోవడం గమనించిన వాటిని తొలగించు చర్యలు తీసుకోవాలని అక్కడ ఉన్నటువంటి దుకాణాల యాజమాన్య వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ కుఆదేశించారు. అనంతరం మున్సిపల్ స్టేడియం నందు నిర్వహిస్తున్నటువంటి కేఎంసి స్పోర్ట్స్ మీట్ 2025 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ మైదానం నందు వచ్చినటువంటి వాకర్లకు వాకర్స్ ఈవెంట్ ను నిర్వహించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా శకటం పనులను సీనియర్ అసిస్టెంట్ శివకుమార్ ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి తో ఆ యొక్క పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ , శానిటరీ ఇన్స్పెక్టర్ నాగ సుబ్బయ్య నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తి విద్య నుంచి ఉపాధి కల్పన

విశాలాంధ్ర-కడప: వృత్తి విద్య నుంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చునని ప్రధాన ఉపాధ్యాయులు మేరీ, బ్యూటీ, వెల్నెస్ ట్రైనర్ సురేఖలు పేర్కొన్నారు. శుక్రవారం కడపలోని చమ్మామియా పేటలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ తరపున వృత్తి విద్యా కోర్సులైన బ్యూటీ అండ్ వెల్నెస్ పై విద్యార్థినిలకు కాస్మొటిలిస్ట్, ట్రికాలజిస్ట్, నిపుణురాలు వి.రాధిక రెడ్డి చే అవగాహన కల్పించారు. బ్యూటీ కోర్స్ తర్వాత ఏ విధంగా ఏ వృత్తిలో ఎదగాలో విద్యార్థినిలకు వివరించారు.

... మద్యం షాపులు ఎంపిక

(మొదటి పేజీ తరువాయి) వల్లూరు మండలంకి ఈడీగ, పెద్దముడియం మండలంకి గౌడ్, పులివెందుల మున్సిపాలిటీకి గౌడ్, ఎస్. ఎ. కాశీనాయన మండలంకి ఈడీగ, ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి ఈడీగ, బద్వేలు మున్సిపాలిటీకి ఈడీగ, ప్రొద్దుటూరు రూరల్ కు ఈడీగ, కాజీపేట మండలంకు గౌడ్, చక్రాయపేట మండలంకు ఈడీగ, కడప మున్సిపాలిటీ కు ఈడీగ, వి.ఎన్.పల్లి మండలంకు గౌండ్ల, చింతకొమ్మదిన్నె మండలంకు గౌడ ఉప కులాలను లాటరీ ద్వారా 14 మద్యం షాపులకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ లాటరీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, దుకాణాలకు (ఆన్లైన్/ ఆఫ్లైన్ /హైబ్రిడ్ మోడ్) ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుల సమోదు మరియు సమర్పణ ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి 6వ తేదీన దరఖాస్తుల పరిశీలన లాటరీ కి సంబంధించిన సన్నాహాలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 7వ తేదీన జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ ప్రక్రియ ద్వారా షాపుల కేటాయింపు జరుగుతుందని ఎంపికైన దరఖాస్తుదారులకు సమాచారం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవి కుమార్, సి.ఐ. కృష్ణ కుమార్, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి భారత్ కుమార్ రెడ్డి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలు, సిసి రోడ్లు, స్కూల్స్‌ను తనిఖీ చేసిన ఎంపిడిఓ

విశాలాంధ్ర -అట్లూరు : మండలంలోని ముత్తుకూరు, మాడపూర్, కుంభగిరి తదితర సచివాలయాలను, ఆరోగ్య కేంద్రాలను, సిసి రోడ్స్ లను అట్లూరు ఎంపీడీవో భాస్కర్ బాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం పలు ప్రభుత్వ పాఠశాలలోని వంటశాల, త్రాగునీరు , మధ్యాహ్న భోజనం స్వయంగా తిని రుచి చూసి సంతోషం వ్యక్తం చేశారు. భోజనం, మెనూ, పారిశుద్ధ్యం సౌకర్యాల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులతో 100% ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన ఆహారం అందే విధంగా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శివ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాహసిల్దార్‌గా సుబ్రహ్మణ్యం రెడ్డి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-సంబేపల్లె: సంబేపల్లె తాహసిల్దా రుగా సుబ్రహ్మణ్యం రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లోని ఎల్ ఏ సెక్షన్ లో సూపరింటెండెంట్ గా పని చేస్తూ సంబేపల్లెకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న వెంకటేశ్వర్లు డిప్యూటీ తాహసిల్దార్ గా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా శుక్రవారం వెంకటేశ్వర్లు సుబ్రమణ్యం రెడ్డికి రికార్డులు అప్పగించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలపై ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ డిటి స్రవంతి, ఆర్ఐ రవికుమార్, సర్వేయర్లు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాచిరెడ్డిగారిపల్లెలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర -సుండుపల్లె: పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మాచిరెడ్డి గారిపల్లి పంచాయతీ, మడితాడు పంచాయతీ నాయనివారిపల్లి ,గ్రామాలలో శుక్రవారం పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి 42 పశువులకు ప్రథమ చికిత్స అందించారు. 650 గొర్రెలకు పారుడు వ్యాధికి వాక్సిన్ అందజేశారు. ఈ కార్యక్రమం లో డా కె. విజయ కుమార్ సహాయ సంచలకులు, డా రవి కుమార్ నారే రాయచోటి, సుండుపల్లి పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆందోళన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు కౌన్సిల్ తహసీల్దార్ మరియు మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కార్యాలయాల వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కడప జిల్లా సహాయ కార్యదర్శి పీటర్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో నారాయణ జూనియర్ కళాశాల బాయ్స్ హాస్టల్ నందు బిల్డింగ్ మూడో ఫ్లోర్ నుంచి దూకి మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే అబ్బాయి మరణించడం జరిగిందని, నారాయణ జూనియర్ కళాశాలను సీజ్ చేసి కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి పీటర్, రాహుల్, నాని, టోని, చార్లెస్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కొబ్బరి పరిశోధన సంస్థచే రైతులకు శిక్షణ

విశాలాంధ్ర – కలికిరి: మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరం కాలనీ దగ్గర ఉన్న కృషి విజ్ఞాన కేంద్ర కార్యాలయం నందు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె మంజుల మాట్లాడుతూ.. కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్ అనగా జాతీయ కొబ్బరి పరిశోధన సంస్థ వారు చే మన కృషి విజ్ఞాన కేంద్ర కార్యాలయం నందు వ్యవసాయ రైతులకు ఫ్రెండ్స్ ఆఫ్ కోకోనట్ అనే అంశంపై 28 నుండి ఫిబ్రవరి 3 వరకు అనగా సుమారు 7 రోజులు పాటు శిక్షణ తరగతులను నిర్వహించనున్నారన్నారు. ఈ శిక్షణ తరగతులలో శిక్షణ పొందాల నుకున్న రైతులు 8008500320, 8008724282 ఈ ఫోన్ నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా ఫోన్ చేసుకున్న రైతులలో 20 మంది రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడునని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కే మంజుల తెలిపారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోటూరు వెంకటేష్ పట్టణంలోని బైపాస్ రోడ్డులోని ముక్తియార్ ఆయిల్ మిల్ ఎదురుగా ఏర్పాటుచేసిన నూతన ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాచమల్లు ప్రసాద్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికి పూలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత డాక్టర్ ఏఆర్. సురేష్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర– మదనపల్లె : ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్-2025 అవార్డు అందుకున్న డాక్టర్ ఏఆర్ సురేష్ ను శుక్రవారం విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ బిఎం బిర్లా సైన్స్ సెంటర్, మాస్టర్ కేశవ కరాటే అకాడమీ వారి ఆధ్వర్యంలో మదనపల్లె నుండి కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏఆర్.సురేష్ సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ 2025 పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, కరాటే రంగంలో విశిష్ట సేవలందిస్తున్న డాక్టర్ ఏ.ఆర్ సురేష్ కు ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు–2025 రావడం సంతోషంగా ఉందన్నారు. అలాగే యూత్ కరాటే క్లబ్ కు చెందిన విద్యార్థులకు ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు – 2025 ను షేక్. కాలేషా మస్తాన్, డిపి. హేమాంష్, ఎన్. ప్రీతం తేజ్ కూడా అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృష్ణాలయం కమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక అన్వర్ హాల్ వద్ద మధ్యాహ్నం 12:30గంటలకు నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, కడప ప్రాజెక్ట్ డైరెక్టర్, డి. శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో జనవరి 24 న జాతీయ బాలిక దినోత్సవం కలెక్టరేట్ సభ భవనం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అతిదిసింగ్, రీజినల్ జాయింట్ డైరెక్టర్ మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ రోహిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలకు విద్య యొక్క ప్రాధాన్యత ఎక్కువగా కలదు చదువుకుంటే అన్ని రంగాలలో కూడా ముందంజలో ఉంటారు. పురుషులకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రతి రంగంలో కూడా ఉన్నత స్థానంలో చాలామంది ఉన్నారు. పురుషుల కన్నా స్త్రీలు ఎక్కువగా విద్యలో ముందంజలో ఉన్నారు ఆత్మ రక్షణకై కరాటే లాంటి విద్యలు కూడా నేర్చుకోవాలని తెలియజేశారు ఆడపిల్లలను రక్షించాలి, ఆడపిల్లలను చదివించాలి,లింగ వివక్షత చూపకూడదని, ప్రతి ఆడపిల్లకు సమాన హక్కు మరియు బాలిక సాధికారత వంటి విషయాలు తెలియజేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిని డి.శ్రీలక్ష్మీలు మాట్లాడుతూ ఆడపిల్ల ఇంకను ఒంటరిగా బయటకు ధైర్యంగా బయటకు వెళ్లలేని పరిస్థితి ఇప్పటికీ ఉందని ఆడపిల్లల పట్ల తల్లిదండ్రులు వారికి ధైర్యం చెబుతూ పిల్లల పట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆడపిల్లలకి సెల్ఫ్ డిఫెన్స్ కొరకు ప్రత్యేకమైన నైపుణ్యాలు నేర్పించినప్పుడు తమకు తాము వారు రక్షించుకోబడతారని తెలియజేశారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర–లక్కిరెడ్డిపల్లి : బాలికలు అన్ని రంగాల్లో అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ దాద్ బీ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకొనుటకు పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలన్నారు. హెడ్మాస్టర్ రమణమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మహిళే అని, ఇలా ఎంతో మంది మహిళలు సామాజి కంగా రాజకీయంగా ఆర్థికంగా అంది రంగాల్లో రాణిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తులసమ్మ, లక్ష్మీదేవి, ఎఎన్ఎస్ కేలు ప్రశాంతి, ప్రవీణ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గుంతలు లేని రహదారులే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నియోజకవర్గ పరిధిలో గుంతలు లేని రహదారులే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం చిట్వేల్ మండలంలోని సి కందులవారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు 10 లక్షల రూపాయలతో 220 మీటర్లు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో దశల వారీగా సిమెంట్ రోడ్డు నిర్మించి ఇబ్బందులు తొలగిస్తామన్నారు. అభివృద్ధి పనులకు నిధులు అడిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్పందించి నిధులు మంజూరు చేశారని కొనియాడారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమల శాఖ చైర్మన్ కస్తూరి కోటేశ్వరచౌదరి (కెకె), తెలుగు యువ నాయకులు ముక్కా విశాల్ రెడ్డి,సాయివికాస్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, కాకర్ల లారీ సుబ్బరాయుడు, కాకర్ల నాగార్జున, కట్టా గుండయ్య నాయుడు, ఎంపిడిఓ మోహన్, పంచాయితీ రాజ్ ఏఇ జగదీష్, సెక్రటరీ రామసుబ్బారెడ్డి, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధమైన జీవనంతో ఒత్తిడికి దూరం

విశాలాంధ్ర–కడప వైవీయూ : ప్రణాళిక బద్ధమైన, విలువలతో జీవించడం మానసిక ఆరోగ్యవంతులుగా నిలుపుతుందని విద్య వైద్య రంగాల్లో ప్రముఖులు ఉద్ఘాటించారు. తమిళనాడు శ్రీపెరంబుదూర్లోని రాజీవ్ గాంధీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ డెవలప్‌మెంట్ భారత ప్రభుత్వ పార్లమెంట్ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, వైవీయూ ఎన్.ఎస్.ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో "యువత మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహిం చడం(యూత్ మెంటల్ హెల్త్ ప్రమోషన్ ట్రైటీవోటీ ప్రోగ్రామ్)" పై శిక్షకుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో రెండోరోజు శుక్రవారం రిమ్స్ మానసిక వైద్య నిపుణులు డా. వెంకట రాముడు హాజరై మాట్లాడుతూ మానసిక జబ్బుల రకాలు వాటి నివారణ మార్గాల గురించి అవగాహన కల్పించారు. తెలుగు శాఖ ఆచార్యులు ఎన్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ఒత్తిడిని అధిగమించడానికి సాహిత్యం ఉపకరించే విధానంపై ఉదాహరణలతో వివరించారు. సైకాలజీ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ లలిత మాట్లా డుతూ యువతలో మానసిక ఆరోగ్యానికి గల కారణాలు, నివారణ మార్గాలను సూచించారు. డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒత్తిడి జయించడానికి రిలాక్సేషన్ విధానం, బిహేవియర్ థెరఫీ పట్ల అవగాహన కల్పించారు. బోటనీ అధ్యాపకులు డాక్టర్ ఎస్. రాజగోపాల్ రెడ్డి ఆరోగ్యకరమైన జీవన విధానాల గురించి వివరించారు. శిక్షణ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ వైవియు కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీత సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు పాల్గొన్నారు.

వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర– మదనపల్లె : హెల్మెట్ ప్రయాణం ప్రాణాలకు రక్షణ అని మదనపల్లి డిఎస్పీ కొండయ్యా నాయుడు పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మదనపల్లె పట్టణంలో ఎన్సీసీ, స్కౌట్స్ అండ్ గౌడ్స్ విద్యార్థులు, పోలీసులు భాగస్వామ్యంతో మదనపల్లి పట్టణంలో రోడ్డు భద్రత మాసోత్సవాల ర్యాలీ నిర్వహించారు. స్థానిక మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణం నుంచి ఆర్టీసీ బస్టాండ్, సిటిఎం రోడ్, టౌన్ బ్యాంక్ సర్కిల్, చిత్తూరు బస్టాండ్, బెంగళూరు బస్టాండ్, మల్లికార్జున సర్కిల్, ఆనీ బిసెంట్ సర్కిల్, కదిరిరోడ్డు సుందర్ రాజు పెట్రోల్ బంక్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఓ సందర్భంగా డీఎస్పీ కొండయ్య నాయుడు మాట్లాడుతూ సుప్రీం కోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు.. వాహన చోదకులు హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవడం సురక్షితమన్నారు. ఖచ్చితంగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఎరిషావల్లి, రామచంద్ర, కళా వెంకటరమణ, రమేష్, ఎస్సైలు, పోలీస్ కానిస్టేబుల్స్, కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు, పోర్డు డైరెక్టర్ లలితమ్మ, పాల్గొన్నారు.

వార్డుల్లో కమీషనర్ పర్యటన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ వి.మల్లి కార్జున పట్టణ పర్యటనలో భాగంగా పలు వార్డుల్లో పర్యటించారు. స్థానిక జోక్ పాళెం వీధి నందు కాలువ నందు పేరుకుపోయిన చెత్తను పారిశుధ్య కార్మికులచే తొలగిం చారు. అలాగే రాజాజి రోడ్డు మరియు మోక్షగుండం వీధి తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. మెయిన్ బజార్ మరియు రాజాబాట వ ఈధి నందు ఉన్న షాపులకు సంబంధించి ట్రేడ్ లెసెన్స్‌లను వసూలు చేయవలసిందిగా లేనివాటికి కొత్తగా ట్రేడ్ లైసెన్స్‌లను విధించవలసిందిగా సంబంధించిన వార్డు శానిటేషన్ సెక్రటరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు గోవిందరెడ్డి, ఎం.సునీత తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో హెూటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే కిషోర్

విశాలాంధ్ర- పీలేరు : తిరుపతిలోని అన్నారావు సర్కిల్లో ఘనంగా న్యూ తెలుగు అరామస్ హెూటల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలం మాజీ ఎంపీపీ నాగేశ్వరరెడ్డి, (చిన్నబాబు) చిన్న అల్లుడు అయినటువంటి లక్ష్మి ప్రసాద్ రెడ్డి నూతనంగా హెూటల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిను ఆహ్వానించి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అయన చేతుల మీదుగాహెూటల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీ కృష్ణాగీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు "స్కిల్ ఇన్‌టెర్న్ ప్రైవేట్ లిమిటెడ్" బెంగుళూరు కంపెనీచే క్యాంపస్ డ్రైవ్(జాబ్ మేళా) నిర్వహించారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో కళాశాల విద్యార్థులు 315 మంది సెలెక్ట్ అయ్యారని కళాశాల కరస్పాండెంట్ ఎం.హరి నారాయణ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు స్కిల్ ఇన్‌టెర్న్ కంపెనీ వాళ్లు సంవత్సరంకు 5.2లక్షల ప్యాకేజీని ఇస్తారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులందరిని కరస్పాండెంట్ హరినారాయణ, ప్రిన్సిపాల్ డా.మహమ్మద్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపాల్ శారద, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రామ్మోహన్‌లు అభినందించారు.

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రాజబాట వీధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదిన జాతీయ బాలికల దినోత్సవం మన దేశమంతా జరుపుకొని విద్య, ఆరోగ్యము, సమానత్వం గురించి వివరించారు. భారతీయ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి అవగాహణ కల్పించారు. క్షీణిస్తున్న లింగ నిష్పత్తి సమస్యపై దృష్టి పెట్టి తెలియజేయడం, లింగ సమానత్వం గురించి, బాలిక విద్యలను గురించి వివరించడం ప్రధాన లక్ష్యం అని, బాలిక హక్కులను రక్షించడం, పోషకాహారం, లింగహింస, బాల్య వివాహాలను నుండి బాలికలను రక్షించడం, బాలికలను చదివిద్దాం వంటి ఇతర లక్ష్యాలను అధిగమించాలని, బాలికల నిష్పత్తిని పెంచే దానికి భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం, కస్తూర్బా స్కూల్ ప్రవేశపెట్టడం, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ స్థాపించడం, బాలికల రక్షణ దిశ చట్టాలను అమలు చేయడం ప్రభుత్వం ఏర్పాటుచేసిందని అన్నారు. స్కాన్ సెంటర్ నందు లింగ నిర్ధారణ చేస్తే వారికి జరిమానా మరియు శిక్షకు అర్హులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.నజీర్ బాష, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, సూపర్‌వైజర్లు జయమ్మ, ఐసిడీఎస్ సూపర్‌వైజర్ మల్లీశ్వరి, ఏఎన్ఎం సుశీల, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యం : ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజా సమస్యలు పరిష్కారమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యం అని జనసేనపార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు.శుక్రవారం మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జనసేనపార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జనసేనపార్టీ నాయకుల నుండి, కార్యకర్తల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేసిన సహకరించిన నాయకుల,కార్యకర్తల రుణం తీర్చుకుంటామన్నారు. జనసైని కులకు అండగా ఉంటానన్నారు.చిన్న చిన్న మనస్పర్థలను మరిచిపోయి అందరం కలిసి కట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. జనసేనపార్టీ ఎన్ఆర్ఐ కువైట్ నాయకులు జిలకర మురళి రేణిగుంట ఎయిర్ ఫోర్టును ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌గా మార్చాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రాయలసీమ జోన్ నాయకులు పగడాల వెంకటేష్, జోగినేని మణి,పార్టీ నాయకులు కార్యకర్తలు మర్రి రెడ్డెయ్య,ఉత్తరాది శివకుమార్,ముద్దపోలు రామసుబ్బయ్య,అలం రమేష్, అంకిశెట్టి మణి, ముత్యాల కిషోర్ కుమార్ 5 మండలాల నుంచి జనసేనపార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జనసైనికులు అందరూ కలవడంతో పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది.

మిట్స్‌లో ఐఈటిఈ స్టూడెంట్ ఫోరం ప్రారంభం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ ని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీ రింగ్ మరియు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం వారు ఐఈటిఈ (ఎలక్ట్రానిక్స్ మరియు టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ల సంస్థ స్టూడెంట్ ఫోరం ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం వెల్లూరులోని వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో ఎంబెడెడ్ టెక్నాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సీనియర్ గ్రేడ్ 2) మరియు చెన్నై సెంటర్ సభ్యుడు డాక్టర్ డి. విజయేంద్ర బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రారంభోత్సవ కార్యక్రమం సాంప్రదాయకంగా దీపం వెలిగించడంతో ప్రారంభమైంది. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ మరియు టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ అనేది సైన్స్, టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్ సైన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పురోగతికి అంకితమైన భారతదేశంలోని ప్రముఖ ప్రొఫెషనల్ సొసైటీలలో ఒకటి అని, దీనిని 1953లో స్థాపించబడినదని, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ రంగాలలో ఆవిష్కరణ, పరిశోధన మరియు విద్యను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది అని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్, మరియు సంబంధిత విభాగాల అభ్యా సాన్ని ప్రోత్సహించడం మరియు అభివృద్ధి చేయడంతో పాటు సాంకేతిక కార్యక్రమాలు, సెమినార్లు మరియు వర్క్‌షాప్‌ల ద్వారా నిపుణులు, విద్యావేత్తలు మరియు విద్యార్థులు తమ జ్ఞానం మరియు నైపుణ్యాలను పెంపొం దించుకోవడానికి ఒక వేదికగా పనిచేస్తుంది అని అన్నారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు మరియు ప్రభుత్వ సంస్థల మధ్య పరస్పర చర్య మరియు సహకారాన్ని సులభతరం చేస్తుంది అని కూడా అన్నారు. విద్యార్థులు, విద్యావేత్తలు, ఇంజనీర్లు మరియు పరిశ్రమ నిపుణులతో సహా 1,25,000 కంటే ఎక్కువ మంది సభ్యులతో కూడిన విస్తారమైన సభ్యత్వ స్థావరాన్ని కలిగి ఉంది అని, ఇది దేశవ్యాప్తంగా మరియు అంతర్జాతీయంగా విస్తరించి ఉన్న 63 కేంద్రాల నెట్‌వర్క్ ద్వారా పనిచేస్తుంది. ఎలక్ట్రానిక్స్ మరియు టెలికమ్యూనికేషన్ రంగంలో అత్యుత్తమ సహకారాన్ని గుర్తించి, వ్యక్తులు మరియు సంస్థలకు అవార్డులను ప్రదానం చేస్తుందిఅని అన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఈసీఈ విభాగం అధిపతి డాక్టర్ ఎస్. రాజశేఖరన్, ఈఈఈ విభాగం అధిపతి డాక్టర్ ఎ.వి. పవన్ కుమార్, సి.ఎస్.టి విభాగం అధిపతి డాక్టర్ కె. దినేష్, కో - ఆర్డినేటర్ ఆర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

భిన్న సంస్కృతుల మేళవింపు జాతీయ సమైక్యత శిబిరం

విశాలాంధ్ర-కడప వైవీయూ : మైసూర్‌లో జనవరి 16 నుండి 22 వరకు జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో యోగివేమన విశ్వ విద్యాలయ వలెంటీర్ల బృంద నృత్యంలో అత్యుత్తమ ప్రతిభ కనపరచి తద్వారా జాతీయ స్థాయిలో ఆంధ్ర ప్రదేశ్ ఖ్యాతిని పెంపొందించారు అని వైవీయు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ వెంకట రామిరెడ్డి అన్నారు. పిఓ డాక్టర్ పివి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో వెళ్లిన బృందాలకు రాష్ట్ర సంస్కృతి ని, నాగరికతను, వైభవాన్ని వివిధ నృత్యాలు, ప్రదర్శనలు, పాటలు, ఆటల ద్వారా వివిధ రాష్ట్రాలకు పరిచయం చేశారు. పర్సనాలిటీ దెవలప్మెంట్, క్యారెక్టర్ బిల్డింగ్, స్ఫూర్తి ప్రదాతలు స్వామి వివేకానంద, మహాత్మ గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నాయకుల జీవిత విశేషాలు- యువత ఆదర్శం, జాతీయ సమైక్యత - యువత పాత్ర, ఆరోగ్యం, ఆదర్శాలను వివరించారు. డ్రగ్ అబ్యూస్, మహిళా సాధికారత, క్యాన్సర్ అవగాహన తదితర అంశాల పట్ల ప్రతేక కార్యక్రమాలను నిర్వహించారు. యోగివేమన విశ్వ విద్యాలయ విద్యా ర్థులు గ్రూప్ డాన్స్, సోలో డాన్స్‌లో నాగార్జున కళాశాల విద్యార్థి మహే శ్వరి 2వ స్థానం, పాటల పోటీలలో ఎస్‌కేఆర్ మహిళా కళాశాల విద్యార్థి జలజ శ్రీ మంచి ప్రతిభ కనపరచటం ద్వారా జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి బహుమతులను అందుకున్నారు. ఈసంద ర్భంగా ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డిని అభినందించారు.

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా రాజంపేట నూతన ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మనోజ్ రామ్నాథ్ హెగ్డే ని శుక్రవారం క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాజంపేట పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు (డిఆర్‌ఎల్ మనీ) ఎర్రబల్లి వద్ద ఉన్నటువంటి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్ కు వచ్చే సామాన్య ప్రజలకు మెరుగైన సేవలు అందించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం పలు విషయాలపై ఆయనతో చర్చించారు.

సమస్యలు పరిష్కరించాలని చీఫ్ సెక్రటరీకి వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని ఏపీ పవర్ జనరేటింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఈ 1535 పక్షాన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) కె.విజయానంద్‌కు శుక్రవారం వినతిపత్రం అంద జేశారు. చీఫ్ సెక్రటరీని మర్యాద పూర్వకంగా కలుసుకున్న యూని యన్ నాయకులు దీర్ఘకాలిక సమస్యల ను సత్వరం పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని వినతి చేశారు. విజయానంద్ సానుకూలంగా స్పందించినట్లు కార్మిక నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌కుమార్, రామకృష్ణారెడ్డి, రమణయ్య, మహేశ్వర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాధాకృష్ణ, వెంకట్రావ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర-కడప : కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు ఆదేశముతో జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలోని హై స్కూల్స్ యందు ర్యాలీలు మరియు అవగాహన కార్యక్రమంలు నిర్వహిం చడం జరిగినది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశము విద్య, ఆరోగ్యం, సమానత్వం ద్వారా బాలికల సాధికారత, సమాజంలో బాలికలు ఎదు ర్కొంటున్న సవాళ్లపై అవగాహన కల్పించడం.ఈ కార్యక్ర మం లో భాగముగా గంగా భవాని హై స్కూల్ నందు డెమో భారతి ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమము లో డిప్యూటీ డెమో రమణమ్మ, లీగల్ కన్సల్టెంట్ పాలేశ్వర్, హెడ్ మిస్ట్రెస్ పి.మేరీ ,ఉపాధ్యాయు లు మరియు పిల్లలు పాల్గొన్నారు.

రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - ఖాజీపేట: జాతీయ రహ దారి భద్రతా వారోత్సవాల సందర్భంగా ఆర్ఈపిఎల్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం భీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ప్రాథమి క చికిత్స పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లలకు రహదారి భద్రత, ప్రాథమిక చికిత్స గురించి ప్రత్యేక అవ గాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ఆర్ఈపిఎల్ ప్రాజె క్టు హెడ్ మదన్ మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం భీరం విద్యాసంస్థల ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో టోల్ ఆపరేషన్ మేనేజర్లు అరుణ్ రాజ్, చిరంజీవి, సేఫ్టీ మేనేజర్ ప్రైకావలి, రూట్ మేనేజర్ నరీశ్వర రెడ్డి, రూట్ ఆఫీసర్ కుతుబుద్దీన్ బాషా ప్యాట్రోలింగ్, అంబులెన్స్ బృందాలు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర – జమ్మలమడుగు : నేడు జమ్మలమడుగు నగర పంచాయతీ బడ్జెట్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయం నందు ఉన్న కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ ఛైర్ పర్సన్ వేల్పుల శివమ్మ అధ్యక్షతన సమావేశం జరుగుతుం దని తెలిపారు. ఈ సమావేశముకు వైస్ ఛైర్ పర్సన్లు , కౌన్సిలర్లు మరియు కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలని తెలిపారు.

కెఆర్ఎంబి సమావేశానికి ముందే ప్రభుత్వం..

అఖిలపక్షంతో చర్చించాలి

నీటి కేటాయింపుల్లో వాటా కోల్పోతే రాయలసీమపై ప్రభావం

కెఆర్ఎంబి కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రాజెక్టుల వారీగా కేటాయించిన 811 టిఎంసిలలో రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర జిల్లా శక్తి చేసిన సద్దుబాట్ల ప్రకారం ఏపీకి టీఎంసీలు, తెలంగాణకు 298.94 టీఎంసీలు ఇప్పటివరకు వినియోగంలో ఉన్నాయని ఉమ్మడి ప్రాజెక్టు లైన శ్రీశైలం నాగార్జునసాగర్‌లో లభ్యత ఆధారంగా ఏపీ 66%, తెలంగాణ 34% వాడుకునేలా కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశం నిర్ణయిస్తూ వచ్చిందని దాన్ని నేడు తెలంగాణ ప్రభుత్వం 50 శాతం తమకు వాటా కావాలని వితండవాదం చేస్తున్న నేపథ్యంలో 27వ తేదీ సోమవారం మరో కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశం జరుగుతున్నందున ఏపీ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి నీటి హక్కును కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ 75 శాతం నీటి లభ్యత ఆధారంగా 2130 టీఎంసీలుగా లెక్క గట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేయగా మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్కు కల్పించిందన్నారు. తర్వాత ఏర్పడిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మిగులు జలాలను కూడా లెక్క కట్టి మూడు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసి మిగులు జలాల ఆధారంగా నిర్మితమవుతున్న గాలేరు నగరి హంద్రీనీవా వెలుగొండ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు చేయకుండా వెనుకబడిన రాయలసీమ నోట్లో మట్టి కొట్టింది అన్నారు. జరిగిన అన్యాయంపై కేంద్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్న పట్టించుకోకుండా యధావిధిగా అమలు చేయాలని ఆవిడ విటు దాఖలు చేసి కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఎగువభద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి తెలంగాణ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన నీటి కేటాయింపుల పున సమీక్ష పేరుతో రాయలసీమకు అన్యాయానికి తలపెట్టిన బ్రిజేష్ కుమార్ ట్రిబనాలకు కట్టబెట్టడం కట్టబెట్టడం దుర్మార్గమన్నారు. బ్రిజాస్ కుమార్ తీర్పు అమలు కాకుండా ఒకవైపు సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడుస్తుండగానే రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను జటిలం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలకు పాల్పడుతోందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అనుమతులు లేని అక్రమ ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం ఏపీలో కరువు పీడిత రాయల సీమ ప్రాజెక్టులను అడ్డుపడుతుందన్నారు. శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగుల అమలు చేయకుండా విద్యుత్ ఉత్పత్తి పేరుతో వేల టీఎంసీల నీటిని సముద్రంలో వదిలేస్తుందన్నారు. ట్రిభుణాల కేటాయింపులకు అనుగుణం గా నీటి వినియోగం అమల ఎందుకు కేఆర్ఎంపి పరిధిని నిర్ణయించాలని కోరితే అంత రాష్ట్ర పరిధిని దాటి ఆయా రాష్ట్రాలలో పిల్ల కాలువలను కూడా నియంత్రిం చేంత పరిధిని ప్రకటించడం విచారకరమన్నారు. రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజె క్టులు, నీటి కేటాయింపులు, వినియోగం, వివాదాలపై సమగ్రమైన చర్చ జరగా లని రాష్ట్రానికి కేటాయించిన నీటి కేటాయింపుల్లో హక్కును కోల్పోతే దాని ప్రభా వం రాయలసీమ పై పడుతుందని వారన్నారు. కృష్ణానది యాజమాన్య బోర్డు ఆంధ్రప్రదేశ్‌కు తరలించి కర్నూలులో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

చిరుధాన్యాల వంటకాలతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర-పులివెందుల: చిరుధాన్యాల వంటకాలతో బహుళ ప్రయోజనాలు లభిస్తాయని ప్రధాన శాస్త్రవేత్త (తిరుపతి) డాక్టర్ కలీముల్లా వెల్లడించారు. పట్టణ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో ప్రాంతీయ తిరుపతి వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సమన్వయ పరిశోధన పథకం వారి షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక 2024-25 భాగంగా "చిరుధాన్యాలపై అవగాహన, ప్రాసెసింగ్ యంత్రాల సందర్శన" అనే అంశం మీద ఎస్సి కులానికి చెందిన 30 మందికి శిక్షణా కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలీముల్లా చిరుధా న్యాల ఉపయోగాలు, ఆవశ్యకత, పోష కాలు, యంత్రాలు పై సంపూరణ అవగాహన కలిగించేలా కార్యక్రమంలో సుదీర్ఘంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఆహార సంక్షోభంతో ఉన్న కుటుంబాలు పోషకార ఒత్తిడితో బాధపడుతున్నారని, చిరుధాన్యాలు తీసుకోవటం వలన పోషకాలు పుష్కలంగా మన శరీరానికి అందుతాయన్నారు. అధ్యాపకురాలు డాక్టర్ కీర్తి రెడ్డి చిరుధాన్యాల నుండి విలువ ఆధారిత ఉత్పత్తులు అనే అంశం మీద ప్రసంగించా రు. అనంతరం అధ్యాపకు డు డాక్టర్. సాయి శ్రీనివాస్ కళాశాలలో ఉన్న ఎల్.బి.ఐ సెంటర్ లో చిరుధాన్యాల యంత్రాల పనితీరును, వివరాలను వివరించి స్వయంగా కొర్రలును శుద్ధి చేయటం, పొట్టు తీయటం, రవ్వ చేయటం ప్రదర్శన చేసి అభ్యర్థులకు చూపించారు. అధ్యాపకుడు డాక్టర్. జాకిర్ బాషా కళాశాలలో చిరుధాన్యాలతో కుకీస్, కేక్ తయారు చేయు విధానం ప్రదర్శన ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమానికి వచ్చిన అభ్యర్థులకు శిక్షణా కార్యక్రమం కిట్, సర్టిఫికెట్లతో పాటు కొర్ర రవ్వ, రాగి మాల్ట్, మరియు జొన్న, రాగి, సజ్జలతో తయారు చేసిన లడ్డులు, చిరుధాన్యాలు సావరీస్ ఉచితంగా పంపిణీ చేసారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల ఎల్.బి.ఐ అధికారి ఇంజనీర్ సజ్నా, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు, కళాశాల పీ.డి రాజశేఖర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

నైతిక విలువలు పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-సంబేపల్లె: విద్యార్థులు చిన్ననాటి నుండే నైతిక విలువలు పెంపొందించుకోవాలని మానవత స్వచ్ఛంద సంస్థ రాయచోటి శాఖ ఛైర్మన్ అరమాటి శివ గంగిరెడ్డి సూచించారు. సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవత సంస్థ అద్వర్యంలో శుక్రవారం మానవతా విలువలపై అవగాహనా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలు లేని విద్య ఎంత మాత్రం మంచిది కాదని, విద్యార్థులకు విజ్ఞానంతో పాటు విలువలు నేర్పాలని కోరారు. విలువలతో కూడిన విద్య మాత్రమే సమాజ అభివృద్ధికి మూలం అన్నారు. సంస్థ అధ్యక్షులు ఖాదర్ బాషా, కడప, అన్నమ య్య జిల్లాల ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే ప్రతి అంశంను కూడా అర్థం చేసుకొని మంచి మార్కులు సాధించి ఉన్నతమైన శిఖరాలను చేరుకోవాలని అకా క్షించారు. పాఠశాలలో చదువు పరంగా, విలువల పరంగా మంచి ప్రతిభ కనబరచిన రుక్సానా, నరసింహారెడ్డి, తరుణ్ కుమార్ గౌడ్ అనే ముగ్గురు విద్యార్థులకు ప్రథమ బహుమతిగా 1000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 750, తృతీయ బహుమతిగా 500 నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మానవతా సంస్థ సెక్రెటరి అంకం జయచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు గంగాధర్ నాయుడు, కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, డైరెక్టర్లు సుదర్శన్ రెడ్డి, విల్వపతి రెడ్డి, బివి నాగయ్య, శివారెడ్డి, శివరామకృష్ణ, జిల్లా సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన జిల్లా పోలీసు అసోసియేషన్ నాయకులు

విశాలాంధ్ర-కడప : కడప జిల్లా నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన యువ ఐపీఎస్ ఆఫీసర్ ఈ.జి. అశోక్ కుమార్‌ను కడప జిల్లా పోలీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ యోగ, ట్రెజరర్ గంగరాజు యాదవ్, రాష్ట్ర, జిల్లా కోఆప్షన్ మెంబర్ బండా రు రామకృష్ణ, కార్యవర్గ కార్యవర్గ సభ్యు లు జగన్మోహన్ రెడ్డి, కిరణ్ కుమార్, లక్ష్మీదేవిలు మర్యాద పూర్వకం గా కలిసి అభినందనలు తెలియజేశారు.

అడిషనల్ ఎస్పీకి ఉరుసు మహోత్సవ ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: అన్నమయ్య జిల్లా రాయచోటి అడిషన ల్ ఎస్పీ ఎం.వెంకటాద్రి కు స్థానిక హసన్ దాదా దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్ శుక్రవారం ఎస్పీ కార్యాలయం లో మర్యాదపూర్వక కలిసి శాలువా కప్పి సన్మానించి ఉరుసు మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. షరీఫ్ మాట్లా డుతూ ప్రతి ఏడాది ఇలాగే ఈ ఏడాది కులమతాలకు అతీతంగా ఉరుసు మహోత్సవాలను జనవరి 31 గంధం, ఫిబ్రవరి 1 న ఉరుసు నిర్వహి స్తున్నా మని తెలిపారు. కార్యక్రమానికి తప్ప కుండా హాజరు హాజరవుతానని అడిష నల్ ఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు మున్సిపల్ రిటైర్డ్ మేస్త్రి అన్నయ్య కుమారుడు వెంకటేష్, మున్సిపల్ మహిళా కౌన్సిలర్ జోష్న కుమారి తదితరులు పాల్గొన్నారు.